ప్రజాశక్తి
శుక్రవారం 29 నవంబర్ 2024
5
అనంతపురం

హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

జిల్లా అభివృద్ధి సమావేశంలో పాల్గొన్న మంత్రులు, కలెక్టర్, ఎస్పీ, జెడ్పీ చైర్‌పర్సన్

సాగు,తాగునీరు, పరిశ్రమలకు ప్రాధాన్యత

◆ గణాంకాలు కాదు... క్షేత్ర స్థాయిలో పని జరగాలి ◆ జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశంలో మంత్రులు టిజి.భరత్, కేశవ్

టిజి.భరత్

పయ్యావుల కేశవ్

దగ్గుపాటి ప్రసాద్

అమిలినేని సురేంద్రబాబు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో సాగు, తాగునీరు, పరిశ్రమల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యతనిస్తామని జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా ఇంఛార్జీ మంత్రి టిజి.భరత్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లు స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవనంలో జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టిజి.భరత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయం, సాగునీరు, వైద్యం, ఉపాధి హామీ పనులపై సమీక్షా జరిగింది. ఈ సమావేశంలో విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి వెంకట ప్రసాద్, బండారు శ్రావణి, కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ ప్రారంభించాలి : కాలవ

వరి నూర్పిడి ప్రారంభమైంది...ఇప్పటికీ ధాన్యం సేకరణ ప్రారంభమవలేదు.. కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. ప్రభుత్వం సేకరణ ప్రారంభిస్తే మార్కెట్‌లో రైతుకు కొంత ధర లభించే అవకాశముందని ఆయన తెలిపారు. దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ నూర్పిడి ప్రారంభమయ్యే సమయానికి ధాన్యం సేకరణ చేపట్టాలని జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజరుకు ఆదేశించారు. రాయదుర్గంలో ప్రారంభించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరువు మండలాలల్లో కొన్ని మండలాలు లేకుండా పోవడంపై కాలవ శ్రీనివాసులుతోపాటు, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి అధికారుల మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మంత్రి పయ్యాల కేశవ్ స్పందిస్తూ మరో మారు అన్ని అంశాలను పరిశీలించి కొత్తగా చేర్చడానికి ఏదైనా అవకాశాలుంటే ఆ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలని సూచించారు.

హంద్రీనీవా మొదటి దశ వెడల్పు, రెండో దశ లైనింగ్

సాగునీటి రంగంపై జరిగిన చర్చలో మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనంతపురం జిల్లాకు సాగునీటిని అందివ్వాలన్నది ప్రధాన లక్ష్యం అని చెప్పారు. అందులో భాగంగా హంద్రీనీవా మొదటి దశ కాలువ వెడల్పును 3800 క్యూసెక్కులకు పెంచాలని నిర్ణయం చేసిందని చెప్పారు. అదే విధంగా రెండో దశలో లైనింగ్ చేపట్టి ప్రవాహ వేగాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయం చేసిందన్నారు. ఈ మేరకు పనులను చేపట్టాలని ఆదేశించిందన్నారు. తుంగభద్ర డ్యామ్ ఎగువ ప్రధాన కాలువను మరోమారు పరిశీలించి ఎక్కడ పనులు అవసరమో ప్రతిపాదనలను పంపించాలని మంత్రి పయ్యావుల కేశవ్ హెచ్ఎల్‌ఎసి ఎస్ఇ రాజశేఖర్‌ను ఆదేశించారు. అదే విధంగా హంద్రీనీవా కింద 36వ ప్యాకేజీ బిటిపి, పేరూరు ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ వివరాలను సమగ్రంగా రూపొందించాలని భూసేకరణ అధికారికి మంత్రి సూచించారు. పిఎబిఆర్ నిలువ సామర్థ్యం పూర్తి స్థాయి పెంచే అంశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సూచించారు. దీనిపైనా కేశవ్ స్పందించారు. ఇప్పటికే ఆ ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందన్నారు. భూసేకరణ, డ్యామ్ మరమ్మతులకు కలిపి రూ.400 కోట్లకుపైగా అవుతుందని దాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వముందన్నారు.

ఇహెచ్‌ఆర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

ఎలక్ట్రానిక్ హెల్త్ రిపోర్టును రూపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఆబా'ను అమలు చేసే విధంగా చూడాలన్నారు. ఈ రిపోర్టు ఉంటే మనిషి అత్యవసరాల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. క్యాన్సర్ నిర్ధారణకు జరుగుతున్న సర్వేపై డిఎంఅండ్‌హెచ్‌ఒ వివరించారు. అనంతపురం సర్వజన ఆసుపత్రిలో వైద్యులకు తగ్గట్టు ఏర్పాట్లు లేవని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పుడున్న 570 పకడల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరముందని తెలిపారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని తెలిపారు.

పరిశ్రమల స్థాపనపై దృష్టి : మంత్రి టిజి.భరత్

రాయలసీమ జిల్లాలో అవసరమైనంత భూమి అందుబాటులో ఉన్నందున అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇప్పటికే ఆజాద్ అనే సంస్థతోపాటు ఆక్నా అనే అతి పెద్ద సంస్థ కూడా రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చాయని తెలిపారు. మరిన్ని పరిశ్రమలు ఇక్కడికి తీసుకొచ్చేందుకు కృషి జరుగుతోందన్నారు. అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులిచ్చే విన్నపాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. పరిష్కరించలేని పక్షంలో సమాచారాన్ని అయినా తెలియజేయాలని ఆదేశించారు.

కాలవ శ్రీనివాసులు

బండారు శ్రావణిశ్రీ

శివరామిరెడ్డి

బోయ గిరిజమ్మ

అవకాశం లేదనడంతో వెనుదిరిగిన మేయర్

అనంతపురం నగరంలో జరుగుతున్న జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశానికి నగర మేయరు వసీం కలెక్టరేట్‌కు విచ్చేశారు. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన అక్కడికి చేరుకున్నారు. సమావేశంలో పాల్గొనేందుకు ఆయనకు అవకాశం లేదని డిఆర్ఒ మలోలా చెప్పారు. ఈ కమిటీలో సభ్యులుగానున్న వారికి మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పారు. జిల్లా అభివృద్ధి కమిటీ కదా అవకాశముంటుందని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ చెప్పే ప్రయత్నం చేశారు. అయినా లేదని చెప్పడంతో మేయర్ వసీం వెనుదిరిగి వెళ్లారు.

లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

◆ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

◆ పటిష్ట భద్రతా ఏర్పాట్లు

◆ కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్



ముఖ్యమంత్రి పర్యటన ఇలా...

- 12-30గం॥ కర్నాటకలోని తోర్నగల్లు జింథాల్ విజయనగర ఎయిర్‌పోర్టు నుంచి నేమకల్లుకు బయల్దేరారు.
- 12-45గం॥ నేమకల్లు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిపాడ్ వద్దకు ముఖ్యమంత్రి చేరుకుంటారు.
- 1-25కు నేమకల్లు ఇందిరమ్మకాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ
- 2-00గం॥ నేమకల్లు ఆంజనేయస్వామి దర్శనం
- 2-05గం॥ నుంచి 3-05గం॥ వరకు లబ్ధిదారులు, గ్రామస్తులతో ముఖాముఖి
- 3-15గం॥ ప్రజల నుంచి అర్జీల స్వీకరణ
- 3-45గం॥కు నేమకల్లు హెలీప్యాడ్ నుంచి తిరుగు ప్రయాణం
- 4-05గం॥ జింథాల్ విజయనగర ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి విజయవాడ ఎయిర్‌పోర్టుకు వెళ్లనున్నారు.

ప్రజాశక్తి-బొమ్మనహాల్

30వ తేదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా, బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామానికి వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్‌లు అధికారులు, పోలీసు సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నేమకల్లు గ్రామాన్ని గురువారం పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలం, ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ లబ్ధిదారుల గహాలు, నేమకల్లు ఆంజనేయస్వామి దేవాలయం, గ్రామసభ నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్, ఎస్పీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు తెలిపారు. హెలిప్యాడ్ వద్ద ఆర్అండ్‌బి అధికారులు బ్యారికేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి వెళ్లే రూట్ మ్యాప్‌లను పక్కాగా సిద్ధం చేయాలన్నారు. సౌండ్ సిస్టం, ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని శానిటేషన్ తదితర వాటిపై ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలిగించకుండా, హంగూ ఆర్భాటాలకు పోకుండా సజావుగా గ్రామ సభను నిర్వహించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, జెడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్, సర్వే ఏడీ రూప్లనాయక్, అనంతపురం మున్సిపల్ కమిషనర్ నాగరాజు, డిపిఆర్ఒ గురుస్వామి శెట్టి అన్ని శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

సాగునీటి వనరుల అభివృద్ధికి నిధులివ్వండి

ఇన్‌ఛార్జి మంత్రికి సిపిఎం వినతి

వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధికి రూ.7000 వేల కోట్లు నిధులు కేటాయించాలని సిపిఎం నాయకులు మంత్రి టిజి.భరత్‌ను కోరారు. గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన ఇన్‌ఛార్జి మంత్రిని సిపిఎం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, బాలరంగయ్య, ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ జిల్లా నీటి వనరుల అభివద్ధి కోసం ఏడు వేల కోట్ల రూపాయలు నిధులు ఇవ్వాలన్నారు. జిల్లాలో ఇనుము, ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సురెన్సు ఇవ్వాలన్నారు. 2023 ఖరీఫ్, రబీ పంటల బీమా ప్రకటించాలని కోరారు. పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. తుంగభద్ర డ్యామ్‌కు గేట్లు వేయాలని, ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపి కర్నాటక ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరారు. ఉంతకల్లు జలాశయ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అందుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు. భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ జీడిపల్లి నుంచి మొదలుపెట్టిన ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సాగునీరు అందిస్తూ పరిసర గ్రామాలకు తాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే చేపట్టాలన్నారు. పీఏబీఆర్ కుడికాలువ పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని, సుబ్బరాయసాగర్‌కు నీటిని విడుదల చేయాలని కోరారు. జిల్లాలోని చెరువులు, కుంటలను నీటిపారుదల కాలువలతో అనుసంధానం చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో తాగునీటి పథకాలను పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.చంద్రవేఖర్‌రెడ్డి, ఆర్‌వి.నాయుడు, టి.రామాంజినేయులు పాల్గొన్నారు.

'సిఎం గారూ.. రాయదుర్గంపై కరుణ చూపండి'

బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

ప్రజాశక్తి-రాయదుర్గం

అత్యంత వెనుకబడిన, కరువు ప్రాంతమైన రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధిపై కరుణ చూపాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా సిఎం చంద్రబాబు ఈ నెల 30వ తేదీ రాయదుర్గం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా ఆయన విన్నవించారు. నియోజకవర్గంలో ప్రకృతి వనరులు, ఖనిజ సంపద పుష్కలంగా ఉన్నప్పటికీ అక్రమార్కుల పాలవుతుందన్నారు. ఇసుక, మట్టి కర్నాటకకు విచ్చలవిడిగా రవాణా అవుతుందన్నారు. వైసిపి పాలనలో కొందరు నాయకులు జగనన్న కాలనీల పేరిట భూములు కాజేసి రైతులకు అన్యాయం చేశారన్నారు. బిటిపి ఎత్తిపోతల పథకం చేపట్టాలని, తుంగభద్ర ఎగువ కాలువకు సమాంతరంగా కాలువ నిర్మించాలని కోరారు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక వేలాది మందికి ఉపాధి కల్పించే రెడీమేడ్ గార్మెంట్స్ పరిశ్రమ చతికిలపడిందన్నారు. ఉత్పత్తిదారులు, వ్యాపారులకు ప్రోత్సాహకాలు అందించాలని, వలసలను నివారించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారన్నారు. తాగునీటి పథకం నిర్వహణలో లోపం వల్ల పట్టణంలో తాగునీటి సమస్య నెలకొందన్నారు. కాలనీలు, లేఅవుట్లలో అక్రమాలను అరికట్టాలన్నారు.

ఆయాలకు బకాయి వేతనాలు చెల్లించాలి

రాయదుర్గం : మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం ఆయన ఆయాలతో కలిసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా 80 ప్రభుత్వ పాఠశాలల్లో 97 మంది ఆయాలుగా పని చేస్తున్నారని, వీరికి జులై నుంచి, జూనియర్ కళాశాలల్లో ఆయాలకు 8 నెలల నుంచి వేతనాలు అందక కుటుంబ పోషణ భారమైందన్నారు. వీరికి ఇచ్చే అరకొర వేతనాలను కూడా ప్రతి నెలా సక్రమంగా ఇవ్వకపోవడం దారణమన్నారు. ఆయాలకు బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని, లేనిచో ఆయాలతో కలిసి ఎంఇఒ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆయాలు ఎర్రమ్మ, అంజనమ్మ, సుజాత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ఉడేగోళం వద్ద రోడ్డు పనులకు వేసిన నల్ల మట్టి

బిటి రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు.!

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మండలంలోని 74-ఉడేగోళం గ్రామం వద్ద చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి నాసిరకంగా చేపడుతున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. వివరాలు.. రూ. 13 కోట్ల వ్యయంతో 74-ఉడేగోళం సమీపంలోని మధ్యానేశ్వరస్వామి ఆలయం ఆర్చి నుంచి గుమ్మగట్ట మండలంలోని కొత్తపల్లి వరకూ రెండు వరుసల బిటి రోడ్డు వేసేందుకు ద్వారకామయి కన్‌స్ట్రక్షన్స్(డిఎంసి) పనులు చేపట్టింది. అయితే నిర్మాణ సమయంలో కేవలం అర అడుగు లోతు మాత్రమే మట్టి తవ్వి రోడ్డు వేస్తున్నారని, ఎర్రమట్టికి బదులుగా నల్ల మట్టిని ఉపయోగిస్తున్నారు. దీంతో రాయంపల్లి సమీపంలో ఉన్న గవి సిద్దేశ్వర ఫ్యాక్టరీకి ఇనుము ముడి సరుకు తీసుకెళ్లే రెండు లారీలు గత బుధవారం నల్ల మట్టిలో ఇరుక్కుపోయాయని లారీల డ్రైవర్లు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు పనులను పర్యవేక్షించి నాణ్యతగా చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బి అధికారులను వివరణ కోరెందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

15లోపు 'టమోటా' ప్రీమియం చెల్లించాలి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

రబీ సీజన్‌లో టమాటా పంట సాగు చేసిన రైతులకు వాతావరణ బీమా సౌకర్యం ఉందని ఉద్యాన అధికారి కృష్ణతేజ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్‌లో కాకుండా కొత్తగా అక్టోబర్ 1వ తేదీ తర్వాత టమోటా సాగు చేసిన రైతులు ఈ క్రాప్ నమోదుతో పాటు ఎకరాకు రూ. 1600 చొప్పున డిసెంబర్ 15వ తేదీ లోగా ప్రీమియం చెల్లిస్తే, పంట నష్టపోతే ఎకరాకు రూ. 32వేలు బీమా పొంద వచ్చన్నారు. అలాగే మామిడికి రూ. 1650 చెల్లిస్తే పంట నష్టపోతే రూ. 33వేలు బీమా వర్తిస్తుంద న్నారు. టమాటా, మామిడి పంటల సాగుకు బ్యాంకు రుణం తీసుకున్న రైతులు ఆయా బ్యాంకుల్లో ప్రీమియం చెల్లించాలన్నారు. పంట రుణం తీసుకొని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ లేదా రైతు సేవా కేంద్రంలో వన్-బి, ఆధార్, బ్యాంక్ అకౌంటు, పంట ధ్రువీకరణ పత్రాలు సమర్పించి ప్రీమియం చెల్లించవచ్చు అన్నారు. వివరాలకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా మేనేజర్ కృష్ణసాగర్ 9912275799ను సంప్రదించాలని తెలిపారు.

సమాజ మార్పునకు పూలే శ్రీకారం

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

పూలేకు నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహాత్మా జ్యోతిబా పూలే సమాజా మార్పునకు శ్రీకారం చుట్టిన మహనీయుడని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కొనియాడారు. పూలే 134వ వర్థంతి సందర్భంగా గురువారం నాడు అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ మేయర్ వసీం, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఏపీఎస్ఆర్టీసీ కడప రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్ మాట్లాడుతూ సమాజంలో మార్పు తెచ్చిన, స్ఫూర్తి నింపిన వ్యక్తులను స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. అణగారిన వర్గాలను సమాజంలో వేరుచేసి చూస్తున్న రోజుల్లోనే మహాత్మా జ్యోతిబా పూలే దానికి వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. అందరూ సమానమే అన్న నినానందో సమాజా మార్పునకు శ్రీకారం చుట్టిన మహనీయుడు జ్యోతిబా పూలే అన్నారు. ప్రతి ఒక్కరూ జ్యోతిబా పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో సామాజిక అంతరాలు తొలగించేందుకు దేశంలో మొట్ట మొదటిసారి ప్రయత్నం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అన్నారు. మహిళల చదువును వ్యతిరేకించే ఆ రోజుల్లోనే పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలేని దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మార్చి మహిళల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ.మాలోల, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దామని ప్రముఖులు పిలుపు నిచ్చారు. పట్టణం లోని టిడిపి ప్రజావేదిక కార్యాలయంలో గురువారం పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా టిడిపి సీనియర్ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి వారికి నివాళులు అర్పిం చారు. సంఘసంస్కర్త, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శర్మాస్‌వలి, శెట్టూరు మండల కన్వీనర్ తిప్పేస్వామి, రామరాజు, గురుప్రసాద్, అమరబిందు, రాజశేఖర్, షామీర్, రామాంజనేయులు, సత్యానారాయణ, జిలాన్, మునీర్, లోకేష్, సునీల్, హనుమంతరెడ్డి, దాదు, మంజు, మమత, రమాదేవి, మోహన్, చాంద్‌బాషా పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, గుమ్మగట్ట మండల కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, కౌన్సిలర్లు పొరాలు గోవిందరాజులు, శారద, శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ మెంబర్లు శ్రీనివాసులు, నజీర్, వైసిపి నాయకులు పొరాలు శివ, వెంకట్‌రెడ్డి, వీరభద్రారెడ్డి, దిలావర్ బాషా, వన్నప్ప, రామాంజనేయులు, గంగాధర్, రవి పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా

ప్రజాశక్తి-డి.హీరేహాల్

మండలంలోని గుడిసెలపల్లి గ్రామానికి చెందిన రాళ్ల తిమ్మారెడ్డి వైసిపి జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈయన గత ప్రభుత్వంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజీనామా వెనుక ఎవరి ప్రోద్బలం లేదని మరొకరికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో వైసిపి బలోపేతానికి ఓ కార్యకర్తగా పని చేస్తానని తెలిపారు.

కెజిబివిలో బోధన సిబ్బందిని నియమించండి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

స్థానిక కెజిబివి, కెజిబివి జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బోధన సిబ్బందిని(ఉపాధ్యాయలు, అధ్యాపకులు) నియమించాలని గిరిజన సంక్షేమ వికలాంగుల రాష్ట్ర కమిటీ నాయకుడు జనార్ధన్ డిమాండ్ చేశారు. బోధన సిబ్బంది కొరత వల్ల విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా సిలబస్ అంతంత మాత్రంగానే ఉందని మండిపడ్డారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, విద్యా శాఖ ఉన్నతాధికారులు బోధన సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆత్మీయ సన్మానం

కళ్యాణదుర్గం రూరల్ : మండలంలోని కైరేవు గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీమారెమ్మ జాతర మహోత్సవంలో గ్రామస్తులు ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దేనాయక్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానిం చారు. ఈయన ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి కైరేవు గ్రామస్తులు సన్మానించారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

జీవో 36 ప్రకారం కార్మికులకు వేతనాలివ్వాలి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి కార్మికుల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని సిఐటియు నాయకులు కోరారు. ఈమేరకు గురువారం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టిజి.భరత్‌కు వినతిపత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యను సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఇంజినీరింగ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి వివిఎస్.రాయుడు, నగర అధ్యక్షులు ఓబుళపతి, ప్రధాన కార్యదర్శి మురళీమోహన్, కోశాధికారి ఎం.పోతులయ్య, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీద్దాం

కూటమి పాలనలో రైతాంగానికి అన్యాయం-వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రజలే నడుం బిగించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హామీలు ఇవ్వడం..అధికారంలోకి వచ్చాక కాలం వెళ్లదీయడం చంద్రబాబుకు అలవాటేనని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల హనీమూన్ పిరియడ్ ముగిసిందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా 'సూపర్ సిక్స్' పేరుతో అధికారంలోకి వచ్చి హామీల అమలును విస్మరించడం బాధాకరమన్నారు. చంద్రబాబు కేవలం మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మెడలు వంచి హామీలను అమలు చేసేలా చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ముగిసి అతివృష్టి, అనావృష్టితో పంటలన్నీ తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. కనీస దిగుబడులు రాని పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఇలాంటి పరిస్థితులు వస్తే ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా అందచేశామన్నారు. అదే చంద్రబాబు ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతోందని మండిపడ్డారు. జిల్లాలో వాస్తవ పరిస్థితులకు భిన్నంగా అధికార యంత్రాంగం నివేదికలు పంపుతోందని విమర్శించారు. రైతుల బాధలు వర్ణణాతీతంగా ఉన్నా ఎన్నికల ముందు హామీ ఇచ్చిన అన్నదాన సుఖీభవ ఏదీ?అని నిలదీశారు. అలాగే పంటలకు మద్దతు ధర అని ఆర్భాటంగా ప్రకటించిన చంద్రబాబు ఏదీ మద్దతు ధర.. అంటూ ప్రశ్నించారు. వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 37 లక్షల మెట్రిక్ టన్నులు సేకరిస్తామని సాక్షాత్తూ సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారని, కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారన్నారు. ఇకపోతే జిల్లాలో అరటి రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. గతేడాది అరటి (తొలి కొయ్య) టన్ను రూ.25 వేల నుంచి 28 వేలు ఉంటే ఈ ఏడాది కేవలం రూ.17 వేల నుంచి రూ.19 వేలు పలుకుతోందన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే పట్టించుకునే ప్రజాప్రతినిధులు కరువయ్యారని అనంత మండిపడ్డారు. ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్లు వారి లోకంలో వాళ్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. అలాగే వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యాక విత్తనాలు,ఎరువులపై నిఘా ఉంచాల్సిన అధికార యంత్రాంగం నిద్రమత్తులో ఉందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇసుక, మట్టి, మద్యం, బూడిద అమ్మకాలపైనే ఎమ్మెల్యేలు దృష్టి సారించారు తప్ప.. ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇకపోతే హంద్రీనీవా సామర్థ్యాన్ని 6200 క్యూసెక్కులకు చేయడంతోనే రాయలసీమకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం మళ్లీ 3850 క్యూసెక్కులకే పరిమితం చేయడం తగదన్నారు. దీని వల్ల రాయలసీమకు అన్యాయం జరుగుందని, డీఆర్‌సీ సమావేశంలో తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపాలని కోరారు.

విలేకరులతో మాట్లాడుతున్న వెంకటరామిరెడ్డి

అంగన్వాడీలు సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-యల్లనూరు

మండలంలో అంగన్వాడీలు సమయపాలన పాటించాలని ఐసిడిఎస్ సిడిపిఒ భారతి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-1లో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలు, ఆయాలు సమయపాలన పాటించడంతోపాటు వందశాతం రికార్డులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజామణి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థుల ఔదార్యం

ప్రజాశక్తి-అనంతపురం

తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులు పోగేసి నారాయణ పాఠశాల విద్యార్థులు 'థాంక్స్ గివింగ్ డే' సందర్భంగా ఆశ్రయ అనాథాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజెంట్ సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నీలిమ కలిసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వాణీసుధ, గౌసియా, ఆశయ సంస్థ వ్యవస్థాపకులు కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉరవకొండ

రాయదుర్గంలో డిసెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రామప్పచౌదరి, జిల్లా కార్యదర్శులు సంజీవ్‌కుమార్, శేఖర్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు యుటిఎఫ్ ఏర్పడి 50ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు అనేకమంది ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. కావున మహాసభలకు ఎక్కువ మంది ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

తాడిపత్రిని 'మోడల్'గా తీర్చిదిద్దుదాం

ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

అందరం సమిష్టిగా కృషి చేసి తాడిపత్రి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్య స్వగృహంలో నియోజకవర్గ పరిధిలోని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలకు చెందిన ఇంజినీర్లు, ఎంపిడిఒలు, ఇఒఆర్‌డిలు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా శాఖల పరిధిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. నేను మీకు పూర్తి అండగా ఉంటా.. నియోజకవర్గ అభివృద్ధికి మీరు అండగా ఉండాలని కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో కిందిస్థాయి అధికారులు సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు తెలియజేసి పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. తాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

'ఉపాధి' పనుల పరిశీలన

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండలంలోని వివిధ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద చేపట్టిన పనులను కేంద్ర జలశక్తి అభియాన్ బృందం సభ్యులు పరిశీలించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని బుక్కరాయసముద్రం పంచాయతీలో చేపట్టిన ఫారంపాండ్, మ్యాంగో ప్లాంటేషన్, డగౌట్ పాండ్, ఓపెన్ ఎయిర్ జైలు ప్రాంతంలో చింతచెట్ల చుట్టూ తీసి ట్రెచ్ పనులు, అనంతసాగరం చెరువు కట్టపై కంపచెట్ల తొలగింపు పనులను కేంద్ర జలశక్తి అభియాన్ బృందం సభ్యులు, సెంట్రల్ నోడల్ ఆఫీసర్ ఆరులనందన్, టెక్నికల్ ఆఫీసర్ షరీఫ్‌ఖాన్, డ్వామా అదనపు పీడీ కె.సుధాకర్‌రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథ్‌రెడ్డి, తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పర్యవేక్షకులు శైలజ, బికెఎస్ క్లస్టర్ ఎపిడి అనూరాధ, ఎంపిడిఒ సొలమన్‌రాజ్, ఓపెన్ ఎయిర్ జైలు పర్యవేక్షకులు మధుసూదన్‌రెడ్డి, ఎఒ శైలజ, అపో పోలేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కింద చేపట్టిన పనులను పరిశీలిస్తున్న అధికారులు

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. ఈమేరకు జిల్లా పర్యటనకు వచ్చిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్‌ను గురువారం నగరంలోని ఆర్‌డీటీ అతిథిగృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పాఠశాలల్లో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న తరగతి గదులు, టాయిలెట్స్, తాగునీరు సమస్య ఉందన్నారు. అలాగే వసతి గృహాల్లో కూడా సమస్యలు ఉన్నాయన్నారు. ఇందుకు ప్రిన్సిపల్ సెక్రటరీ సానుకూలంగా స్పందించి ఆయా సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

రుద్రంపేటకు రెండు ట్రాన్స్‌ఫార్మర్లు

నగరంలోని రుద్రంపేటకు రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేశారు. గురువారం నగరంలోని రుద్రంపేటలో మీ ఇంటికి-మీఎమ్మెల్యే కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు లో ఓల్టేజ్ కారణంగా చాలా ఇబ్బందులు ఎదరవుతున్నాయని, వీధి లైట్లు కూడా సరిగా వెలగడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెండు ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

మల్టీ సర్వీసెస్ సెంటర్లుగా ఫ్యాక్స్‌లు

జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ ఇ.అరుణకుమారి

ప్రజాశక్తి-అనంతపురం

రాష్ట్ర ప్రభుత్వం అతిత్వరలో ఫ్యాక్స్‌లను మల్టీసర్వీసెస్ సెంటర్లుగా తీర్చిదిద్దేందుకు నిర్మాణాత్మకమైన చర్యలను తీసుకుంటోందని జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ ఇ.అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆమె మాట్లాడుతూ సహకార సంఘాల పటిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన ప్రణాళికలను రూపొందిస్తూ ముందుకెళ్తోందన్నారు. హౌస్ బిల్డింగ్ సొసైటీ సూపర్ మార్కెట్ సహకారం నుంచి వచ్చినవేనన్నారు. అంతేగాకుండా డిసిఎంఎస్ ద్వారా గంజి పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. అన్ని పనులు సజావుగా జరిగితే వచ్చే జనవరి నుంచి జిల్లాలోని ఫ్యాక్సులు సమర్థవంతంగా నడుస్తాయన్నారు. జన ఔషధి కేంద్రాల నిర్వహణలోనూ ఫ్యాక్స్ సమర్థవంతంగా పని చేశాయని వివరించారు. జిల్లాలో 64 బాక్సులు ఉండగా, అందులో ప్రభుత్వం సహకార శాఖల అనుసంధానం, డిసిసిబిల కింద 57 ఫ్యాక్స్‌లు నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ నూతన విధానాల ద్వారా 57 ఫ్యాక్సన్ డిటిసి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. ప్రీ మైగ్రేషన్ 5 పూర్తయ్యాయన్నారు. ఇఆర్‌పి ప్రక్రియ మొదలవ్వాల్సి ఉందన్నారు. దేశంలో సహకార శాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో పలు కీలకమైన ప్రక్రియల కారణంగా ఫ్యాక్స్‌కు క్షేత్రస్థాయిలో పట్టు లభిస్తుందన్నారు. రానున్న కాలంలో కమర్షియల్ బ్యాంకులకు పోటీగా మల్టీసర్వీసెస్ సెంటర్లుగా ఫ్యాక్స్ వ్యవహరిస్తాయని వివరించారు.

టమోటా రైతులకు బీమా సౌకర్యం

ప్రజాశక్తి-బెలుగుప్ప

టమోటా పంట సాగు చేస్తున్న రైతులకు వాతావరణ బీమా కల్పించనున్నట్లు కళ్యాణదుర్గం ఉద్యానవన అధికారి కృష్ణతేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్‌లో టమోటా పంట సాగు చేసిన రైతులు ఈ-క్రాప్ నమోదుతోపాటు ఎకరాకు రూ.1600 ప్రకారం డిసెంబర్ 15వతేదీలోగా ప్రీమియం చెల్లించాలని కోరారు. పూర్తి వివరాలకు అగ్రికల్చర్ బీమా కంపెనీ జిల్లా మేనేజర్ కృష్ణసాగర్ సెల్..99122 75799ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా విశ్వనాథ్

ప్రజాశక్తి-ఉరవకొండ

దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మిడుతుల విశ్వనాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పట్టణంలోని దేవాంగ కళ్యాణ మండపంలో ఉరవకొండ దేవాంగ సంక్షేమ సంఘం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడితోపాటు ప్రధాన కార్యదర్శి కొమ్మసాని బాలచంద్ర, కోశాధికారిగా నిమ్మల వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా చంగలి మహేష్, సభ్యులుగా ఎంసీ నాగభూషణం, గోపాలం దత్తాత్రేయ, గిద్దలూరు సూర్యనారాయణ, ఉట్టి రామాంజనేయులు, ముక్కర బాలచంద్ర, మిడుతుల సూరజ్‌బాబు, నున్న రంగనాయకులు, సాధువు వెంకటస్వామి, నున్న లక్ష్మీనారాయణని ఎన్నుకున్నారు.

48 మంది ఎంపిఇఒలకు పోస్టింగ్

ప్రజాశక్తి-అనంతపురం

చిత్తూరు నుంచి అనంతపురం జిల్లాకు వచ్చిన 48 మంది ఎంపిఇఒలకు జిల్లాలోని వివిధ డివిజన్లలో పోస్టింగులు ఇస్తూ జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో రేషనలైజెషన్ తరాప్రత విస్తీర్ణం ఆధారంగా బదిలీలు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మాతాశిశు మరణాలను అరికట్టాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-అనంతపురం

మాతాశిశు మరణాలను అరికట్టేందుకు వైద్య, ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఇబి.దేవి తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో గత రెండు నెలల్లో జిల్లాలో జరిగిన మూడు మాతా, ఆరు శిశు మరణాలకు కారణాలను వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడైనా మాతా, శిశు మరణాలు సంభవించినప్పుడు మరణానికి ముందు ఎలాంటి కారణాలు ఎదురయ్యాయో తెలుసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ కానుపు తర్వాత కూడా తగిన జాగ్రతలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు పౌష్టికాహారం తీసుకునేలా చూడాలన్నారు. ప్రతి గర్భిణీ 12వారాలలోపు లోపు రిజిస్ట్రార్ చేసుకుని ఆమెకు అన్నిరకాల వైద్యపరీక్షలు, వైద్యసేవలు అందించాలన్నారు. అధిక రక్తస్రావంతో ఏ మహిళా మరణించకూడదన్నారు. ఈ సమావేశంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు రవికుమార్, శంకర్‌నారాయణ, మత్తు మందు నిపుణులు అరుణలత, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ ఇబి.దేవి

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM-I ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURT AT :: SECUNDERABAD

O. P. No. 242 OF 2024

BETWEEN:

Smt. Konde Narsavva and Another ...Petitioners

AND

Mr. Venkata Krishnaiah and Others ...Respondents

To

1.Mr.Venkata Krishnaiah,S/o. Pedda Srinivasulu, Aged 29 Years, Occ: Driver of Crime Vehicle, R/o.H.No.4-214, Pathakota, Tadipatri, Anantapur District-515411- Andhra Pradesh State ...Respondent No.1

2. Mr. Mula Chinna Pakkira Goud, S/o. Narayana Goud, Aged:Major, Occ: Owner of Crime Vehicle, R/o. H.No.12/433, C.B. Road, Tadipatri (V & M), Ananthapur District-515411-Andhra Pradesh State ...Respondent No.2

Please take notice that the above Petitioners have filed the above case for compensation of Rs.23,00,000/- (Rupees Twenty Three Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication against you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said Court on **23-12-2024** at **10.30** A.M. personally or through an Advocate, failing which the matter will be heard in your absence.

// BY ORDER OF THE COURT//

G.UDAY KUMAR,
SREE LATHA CHATLA,
Advocates
#10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad - 500 026.

పంట నమోదు చేసుకోండి : ఎఒ

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలో రబీ-2024లో సాగు చేసిన పంటలను ఈ-పంట ద్వారా నమోదు చేసుకోవాలని ఎఒ కాత్యాయిని గురువారం ఒక ప్రకటనలో సూచించారు. పొలం పాస్ పుస్తకం, ఆధార్ పత్రాలతో సంబంధిత గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్‌ను సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంతకల్లు

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎఐటియుసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వీరభద్రస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్‌ను కార్మికులు గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కార్మిక సంఘం నాయకులు చిన్న కొండన్న, కార్తీక్, వన్నూరప్ప తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సిఐ, ఎస్ఐలు పిలుపునిచ్చారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు 'యాంటీ డ్రగ్ అవేర్నెస్'పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు.. ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని సూచించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ

ఆలూరు అనూరాధకు డాక్టరేట్

ప్రజాశక్తి-అనంతపురం

రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఆలూరు అనూరాధకు తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం హిందీ విభాగంలో డాక్టరేట్ (పిహెచ్‌డి) పొందింది. ఉత్తర భారతదేశంలో హిందీ ప్రముఖ దళిత సాహిత్య రచనాకారులు, కవి జయప్రకాష్ కర్దం, తెలుగు ప్రముఖ దళిత సాహిత్య రచనాకారులు, కవి, పద్మశ్రీ అవార్డు గ్రహీత కొలుకులూరి ఇనాక్ కథల్లో దళిత సమాజం స్థితిగతులు అన్న అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ వరించింది. డాక్టరేట్ చేయడానికి గైడ్‌గా వ్యవహరించిన సీనియర్ ప్రొఫెసర్ రామ్‌ప్రకాష్, సహాయ, సహకారాలు అందించిన హిందీ విభాగం అధిపతి ప్రొఫెసర్ నారాయణకు అనూరాధ కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి పయ్యావులను కలిసిన ఆదినారాయణ

మంత్రిని సన్మానిస్తున్న ఎం.ఆదినారాయణ

శింగనమల : ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం మండలంలోని నాయీబ్రాహ్మణ సమస్యలను మంత్రికి వివరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆదినారాయణ తెలిపారు.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT-Tender Notice.

1	Tender Notice No.	173/2024-25/EE/TO to 209/2024-25/EE/TO/General Funds
2	Scope of Work	Construction of Retaining Wall, construction of CC Road & Drains, Engaging of Vehicles. S&D of Conservative Articles & Coconut Brooms, Supply &Fixing of Submersible Pump & GI Pipe Line & Providing of CC Patches
3	No. of works	38 Nos
4	Estimate Cost Ranging	Rs. 1.10 to 10.00 Lakhs

<u>Note</u>: The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement gov.in

Sd/- Commissioner
Municipal Corporation,
Ananthapuramu

పద్మశాలీయులు అన్నిరంగాల్లో రాణించాలి

పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు

ప్రజాశక్తి-యాడికి

పద్మశాలీలు రాజకీయపరంగా, అన్నిరంగాల్లో రాణించాలని పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలీయులతో సమావేశం నిర్వహించారు. ముందుగా పూలే వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు చేనేత వృత్తే కాకుండా పిల్లలను చదువులు, ఉద్యోగాలు, రాజకీయపరంగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. అనంతరం లక్ష్మీనరసింహులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుత్తా ఎర్రిస్వామి, సహాయ కార్యదర్శి జక్కా వెంకటరామయ్య, కార్యదర్శి జానపాటి సత్యనారాయణ, యాడికి పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ స్వామి, వైస్ ప్రెసిడెంట్ కాలవ శ్రీనివాసులు, కోశాధికారి ఫణిబాబు, సెక్రటరీ నాగరంగయ్య, జాయింట్ సెక్రటరీ జయప్రసాద్, ప్రింటింగ్ ప్రెస్ శ్రీనివాసులు, లోక, నాగేషు, పద్మశాలియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థి సత్తా

ప్రజాశక్తి-ఉరవకొండ

సెపక్‌తక్రా క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైన పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న రేవంత్‌కుమార్‌ను గురువారం ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు బాణాల రాజశేఖర్, చాబాల సర్పంచి మల్లెల జగదీష్, లాలూసాబ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థిని సన్మానిస్తున్న నాయకులు

నేరాలు ఘోరాలు

నార్పలలో చోరీ

నార్పల : మండల కేంద్రంలోని ధూల్‌పేట కాలనీలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ధూల్‌పేట కాలనీలోని రామస్వామి ఆలయం వద్ద నివాసం ఉంటే చాకలి సుధాకర్ కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో కుటుంబ సభ్యులు ఇంటికి బీగాలు వేసి ఊరికి వెళ్లారు. విషయం తెలుసుకున్న గుర్తు తెలియని దండగులు బుధవారం రాత్రి ఇంట్లోకి చొరబడి బీరువాల తాళాలు పగులగొట్టి అందులోని 15 గ్రాముల బంగారం, 25 తులాల వెండి వస్తువులు చోరీ చేశారు. గమనించిన స్థానికులు సుధాకర్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి లబోదిబోమన్నారు. తర్వాత పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు.

భార్య కనిపించలేదని ఫిర్యాదు

బెలుగుప్ప : మండల పరిధిలోని ఆవులన్న గ్రామానికి చెందిన హిందూ కనిపించడం లేదని భర్త అశోక్ గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భర్త అశోక్ తెలిపిన వివరాల మేరకు.. బెలుగుప్ప యూనియన్ బ్యాంకులో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తన భార్య బుధవారం విధులకు అని వెళ్లిందన్నారు. అయితే సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో బంధువుల వద్ద విచారించామన్నారు. అయినా ఆమె ఆచూకీ తెలియకపోవడంతో గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ శివ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గుత్తి : మండలంలోని వన్నెదొడ్డి గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. నంద్యాల జిల్లా ప్యాపిలికి చెందిన రాధాకృష్ణ గుత్తిలోని పలు దుకాణాలకు కిరాణా సరుకులు సరఫరా చేసేవాడు. ఇందులో భాగంగానే గుత్తి ఆర్ఎస్ లోని వివిధ కిరాణా దుకాణాలకు బియ్యం, సరుకులను అందజేసి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. నేషనల్ థర్మల్ పవర్ గ్రిడ్ సమీపంలోని 44వ జాతీయ రహదారి మలుపు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వం తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు.

పేకాట జూదరులు అరెస్టు

బ్రహ్మసముద్రం : మండల వ్యాప్తంగా గురువారం పోలీసులు పేకాట స్థావరాలపై విస్తృతంగా దాడులు చేసినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్ తెలిపారున. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వివరాలు వెల్లడించారు. పాల వెంకటాపురం అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై దాడులు చేసి ముగ్గురిని అదుపు లో తీసుకొని వారి నుంచి రూ. 20,550 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. మండలం లో మట్కా, పేకాట, కర్నాటక మద్యం, బెల్లుషాపులు, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వీటి గురించి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

కర్నాటక మద్యం పట్టివేత

కళ్యాణదుర్గం రూరల్ : పట్టణ సమీపంలోని బ్రహ్మయ్యగుడి వద్ద అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యంను గురు వారం ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎక్సైజ్ పోలీసులు ఆపి తనిఖీ చేశారు. అతడి వద్ద కర్నాటక టెట్రా ప్యాకెట్లు లభించడంతో వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ అధికారిణి ఈఎస్ రేవతి తెలిపారు. ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని ఆమె పట్టణ ప్రజలను కోరారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

యాడికి : మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో లయన్స్, లియోక్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు సహకారంతో గురువారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో బాగంగా 26 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చెల్లా సూర్యనారాయణ, రవిప్రసాద్, సత్యనారాయణ, ఇస్మాయిల్, ప్రసాద్, శేషానందరెడ్డి, కులశేఖర్, కత్తి రమేష్, మురళీకృష్ణ, జయరామిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల ఆన్‌లైన్ పూర్తి చేయాలి

యల్లనూరు : మండలంలోని వివిధ గ్రామాల్లో ఇళ్ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మండల విస్తరణ అధికారి మనోహర్‌బాబు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. మండలంలోని గొడ్డుమర్రి, వెంకటాంపల్లి, తిరుమలాపురం, తదితర గ్రామాల్లో సాగుతున్న హౌసింగ్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందన్నారు. వెంటనే వందశాతం నమోదు పూర్తి చేసేందుచు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పోక్సో చట్టంపై అవగాహన

బెలుగుప్ప : మండలంలోని స్థానిక శ్రీశ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై విద్యార్థులకు గురువారం అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సిఐ చిన్నగౌస్ నేటి సమాజంలో విద్యార్థులు పాటించాల్సిన విధి విధానాలు, భారతజాతి అభివృద్ధిలో నిర్వహించాల్సిన కర్తవ్యాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో యువత పాత్ర చాలా కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు సుమ, ఉపాధ్యాయులు ప్రతాప్, నరేష్, అనిల్, కిరణ్, వన్నూరుస్వామి, ప్రసాద్, రాధమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికుల్ని తరలిస్తే చర్యలు

బెలుగుప్ప : ఆటో్లో పరిమితికి మించి ప్రయాణికుల్ని తరలిస్తే చర్యలు తప్పవని సిఐ చిన్నగౌస్ హెచ్చరించారు. గుంతకల్ డీఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సిఐ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సంబందించిన రికార్డులతోపాటు డ్రైవింగ్ లైసెన్స్‌లను తప్పక కలిగి ఉండాలన్నారు. అలాగే రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరిలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, ఎఎస్ఐ రాందాస్, హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు, మల్లికార్జున, పోలీసులు నాగరాజు, నాగభూషణ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

గట్టు వెంకటరమణప్పకు నివాళి

ఉరవకొండ : శ్రీ గాంధీ హరిజన హాస్టల్ స్థాపించి హరిజనుల అభివృద్ధికి కృషి చేసిన గట్టు వెంకటరమణప్పకు గురువారం పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్ ప్రాంగణంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కమిటీ సభ్యులు ఆనందరాజు, శంకరయ్య, మీనుగ గోపాల్, కోనాపురం ఎర్రిస్వామి, లత్తవరం చంద్రశేఖర్, బి.సాకే రమేష్, వన్నూరుస్వామి, చిన్న ఆంజనేయ, శీనప్ప, మీనుగ రామాంజినేయులు, వీరప్ప, నారాయణస్వామి, ఎర్రిస్వామి, నాగరాజు, ఆంజనేయులు, ఆనంద్, శ్రీరాములు, రాజీవ్‌కుమార్, వెంకటేష్, సుంకన్న, రాజేష్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గట్టు వెంకటరమణప్పకు నివాళులర్పిస్తున్న దృశ్యం

గుంతకల్లులో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

బుక్కరాయసముద్రంలో నివాళులర్పిస్తున్న తహశీల్దార్ పుణ్యవతి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

జ్యోతిరావు పూలేకు నివాళి

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధారణకు ఎనలేని కృషి చేశారన్నారు. 1873 సెప్టెంబర్ 24న, పూలు తన అనుచరులతో కలిసి అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు మారుతీప్రసాద్, కసాపురం రమేష్, జగ్గలి రమేష్, కమిటీ సభ్యులు సురేంద్ర, చక్కా సునీల్ కుమార్, వెంకీ, దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుత్తి : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం గుత్తి ఆర్ఎస్‌లోని పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్‌పీరా, నాయకులు గురుప్రసాద్ యాదవ్, ఎం.రంగస్వామి, కెఎం.రంగనాయకులు, జిఎం.బాషా, భీమలింగ, కౌన్సిలర్ వి.వరదరాజులు పాల్గొన్నారు. అలాగే పెన్షనర్ల భవనంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్ల సంఘం తాలూకా అదనపు కార్యదర్శి జన్నే కుళ్లాయిబాబు, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, రైల్వే ఇన్స్టిట్యూట్‌లో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజకుమార్, ఈదుర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : నగరంలోని సప్తగిరి సర్కిల్ ఉన్న జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా ఛైర్మన్ టి.సి.వరుణ్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, ఇమామ్ హుస్సేన్, నగర కార్యదర్శి విశ్వనాథ్, నాయకులు హిద్దు, నజీమ్, విజయ్ రాయల్, రమణ, ఉదయ్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

పామిడి : సంఘసంస్కర్త సామాజికవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దామని పామిడి సీఐ యుగంధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల వద్ద ఉన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీఎస్పీ నాయకులు వెంకట, ఎదురూరు ఓబులేసు, బీసీ నాయకుడు ఓబులేసు యాదవ్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, నారాయణమూర్తి, అంజీనాయక్, బహుజన నాయకులు పశువుల నాగరాజు, జర్నలిస్ట్ వాల్మీకి గోపాల్, కొండాపురం రాజు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జె.కృష్ణ, ఒబిసి జిల్లా నాయకులు రామ్‌చరణ్‌యాదవ్, గ్రంథాలయం సిబ్బంది ఆదిశేషు, ఎర్రిస్వామి యాదవ్, పుల్లయ్య, చిన్న ఆంజనేయులు, పెద్దిరాజులు, రంగన్న, తదితరులు పాల్గొన్నారు

వజ్రకరూరులో నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

ఉరవకొండ : వజ్రకరూరు మండలం చాబాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వార్డు సభ్యులు లాలూసాహెబ్, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, చంద్రకళ, వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్, విలేజ్ సర్వేయర్ భాను, టిడిపి నాయకులు పంపాపతి, కామాటం శ్రీనివాసులు, కామాటం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, సర్పంచి ఎ.పార్వతి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, సిఐటియు మండల కార్యదర్శి సి.నాగేంద్ర, దళితసంఘం నాయకులు రేకులకుంట రామాంజనేయులు, గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ నాయకులు రామాంజనేయులు, పెద్దన్న, కాశప్ప, ధన, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చందా రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆదినారాయణ మాదిగ, పసల కంబగిరి, వడ్డే సంఘం మండల నాయకుడు రామాంజనేయులు, రజకసంఘం నాయకుడు నారాయణస్వామి, ఒసి సంక్షేమ సంఘం మండల నాయకుడు పిండిమిషన్ నాగిరెడ్డి, వాల్మీకి సంఘం మండల నాయకుడు టి.ఈశ్వరయ్య, మహబూబ్‌బాషా, నేత కార్మిక సంఘం రాజా, వడ్డె సంఘం బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు

పామిడిలో నివాళులర్పిస్తున్న సిఐ, నాయకులు

జిల్లావ్యాప్తంగా వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై జిల్లాలో స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా పోలీసులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 24 గంటల్లో ఉల్లంఘనలపై 2,546 ఎం.వి కేసుల నమోదు చేసి రూ. 5,31,220 ఫైన్లు వేశారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 93, డ్రంకన్ డ్రైవ్ కేసులు 14 ఏటిఎంల భద్రతలో భాగంగా 165 ఏటిఎం సెంటర్స్ ను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100 లేదా 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ హేమాది

పుట్లూరు : మండల పరిధిలోని కోమటికుంట్ల గ్రామ సమీపంలో ఎస్ఐ హేమాద్రి ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా అధిక లోడుతో వెళ్తున్న వాహనాల రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని గుర్తించి అపరాధ రుసు విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలన్నారు. ఆటో వాళ్లు అధిక లోడుతో వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

వైద్యాధికారులు అనికేత్, లక్ష్మీచందన

ప్రజాశక్తి-ఉరవకొండ

సమిష్టి కృషితో బాల్య వివాహాలను నిర్మూలిద్దామని వైద్యాధికారులు అనికేత్, లక్ష్మీచందన పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వై.రాంపురం ఉన్నత పాఠశాలలో 'బాల్య వివాహ నిరోధక చట్టం-2006, వివాహ వయసు, పిసిపిఎన్‌డిటి -1994 చట్టం, 'బేటి బచావో బేటి పడావో', టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలుగు నష్టాలు'పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడా ఉందన్నారు. ముహిళల నిష్పత్తి గణనీయంగా తగ్గడానికి ప్రధాన కారణం వారసుడు కావాలని లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని అమ్మాయి అయితే కడుపులోనే ప్రాణం తీస్తున్నారన్నారు. చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, చేయించుకున్నా జైలుశిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు. అలాగే వయస్సు వచ్చిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా అనేక అనార్థాలకు దారి తీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ, హెడ్ మిస్సెస్ జానకి, ఎంపిహెచ్ఇఒ గోవిందు, ఆరోగ్య సహాయకుడు ఎం.ప్రసాద్‌రావు, ఎంఎల్‌హెచ్‌పి దివ్యభారతి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు హనుమక్క, లలితమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారులు